ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

## ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు


నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, అక్టోబర్ 19 : మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న ఆల్ ఇండియా శారీ మేళ, దసర ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా గురువారం వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నృత్యకారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. డాక్టర్ రమాదేవి శిష్య బృందం గమ్ గణపతిమ్, దేవా దేవం భజే, మామవుతూ శ్రీ సరస్వతి, భజరే గోపాలం, తరంగం అంశాలను, సంధ్యరాజు శిష్య బృందం ఝుమ్ ఝుమ్, రామాయణ శబ్ధం, తిల్లాన అంశాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## వీనుల విందుగా సాగిన నాద బ్రహ్మోత్సవ్

మాదాపూర్, అక్టోబర్ 19: మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో నాద బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆద్వర్యంలో నాద బ్రహ్మోత్సవ్ పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య సంకీర్తనలను ఆలాపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ భారతీయం వ్యవస్థాపకురాలు సత్యవాణి విచ్చేసి అన్నమాచార్య బావనా వాహిని నిర్వాహకులతో కలిసి హజరయ్యారు. ఈ నేపథ్యంలో అన్నమయ్యపురం విద్యార్థులు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్, శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్, శ్రీ అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, గురుస్తుతితో ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రముఖ గాయకుడు శ్రీ వేణు శ్రీరంగం వినాయక నిను విన బ్రోచుటకు, నారాయణతే నమో నమో, ఎవ్వడెరుగును మీ ఎత్తులు, నగవులు నిజమని, గోవిందా గోవిందాయని కొలువరే, పొడగంటిమయ్యా, అదిహో అల్లదిహో, ఆరగించి కూర్చున్నాడల్లవాడే, అప్పని వర ప్రాసాది, ఒకపరికొకపరి, నారాయణాచ్యుతానంద, భావములోన, హరి అవతారమితడు, తందనానా అహి వంటి అన్నమయ్య సంకీర్తనలను ఆలాపించారు. కాగా ఈ కార్యక్రమానికి తబల అభిషేక్, కీ బోర్డు రాజు వాద్య సహకారాన్ని అందించారు. అనంతరం అన్నమాచార్య బావనా వాహినిలో నిర్వాహకురాలు, పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు, సంస్థ అధ్యక్షులు నందకుమార్ చేతుల మీదుగా కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి హారతిని ఇచ్చి ప్రసాద వితరణ గావించారు.

## ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్ యజమానిపై కేసు నమోదు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19: గచ్చిబౌలిలోని ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్ వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. గతంలో ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్‌ను అనుమతి లేకుండా ఏర్పాటు చేయడంతో గ్రేటర్ అధికారులు కూల్చివేశారు. కాగా, వ్యాపారంలో పెట్టుబడి పేరుతో డ్రైవ్ ఇన్ యజమాని తమవద్ద డబ్బు తీసుకొని తిరిగి ఇవ్వమని అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని బాధితులు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని హెచ్‌సీఐ కో– ఆపరేటివ్ సొసైటీలో వెలగపూడి రఘుతేజ, అతడి తండ్రి శ్రీనివాస్ కలిసి ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్‌ను ఏర్పాటు చేశారు. వీరికి స్నేహితుల ద్వారా పరిచయమైన ఠాగూర్ ప్రసాద్ వద్ద తమ వ్యాపారంలో పెట్టుబడి పేరు చెప్పి 2022లో రూ.75 లక్షలు తీసుకున్నారు. వచ్చిన లాభాల్లో 5 శాతం రాయితీ ఇస్తామని నమ్మించారు. ఠాగూర్ వద్ద డబ్బుతీసుకొని ఏంఓయూ కూడా చేసి ఇచ్చారు. కానీ, వ్యాపారం మూసివేయడంతో ఠాగూర్ తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా.. రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. రఘుతేజ, అతడి తండ్రి చంపుతామని బెదిరింపులకు దిగారు. దీంతో బాధితుడు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రఘుతేజ, అతడి తండ్రి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల కిందట రఘుతేజపై కళ్యాణ్ చక్రవర్తి అనే వ్యక్తి కూడా ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. గతంలో రఘుతేజపై డ్రగ్స్ కేసులు సైతం నమోదు కావడం విశేషం.

## ఎంసీపీఐ(యు) శేరిలింగంపల్లి అభ్యర్థిగా అనీల్‌కుమార్

మియాపూర్, అక్టోబర్ 19: శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎంసీపీఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థిగా తుడుం అనీల్‌కుమార్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. బీఎల్ఎఫ్ బలపరచిన అభ్యర్థిగా అనీల్‌కుమార్ ఆయా పార్టీల నేతలు నల్లా సూర్య ప్రకాశ్, మద్దికాయల అశోక్ ఓంకార్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాదగోని రవి, వెంకట్, సుధాకర్, ఉపేందర్, సుకన్య, తుకారం, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- ఎమ్మెల్యేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు
- బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు


సుభాష్‌నగర్‌లో కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్ లోకి చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,అక్టోబర్19: ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించడంతో పాటు కాలనీలను ఆదర్శవంతగా తీర్చిదిద్దిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు సూదుల సంపత్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా అన్నారు. గురువారం డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ ఫేస్–1 కాలనీలో జరిగిన చేరికల సభలో కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌గౌడ్ మాట్లాడుతూ కేవలం ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్–1లో రూ. సుమారు 4 కోట్ల వ్యయంతో సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీహాల్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించిన ఎమ్మెల్యే వివేకానంద్ పనితీరుతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కేపీ వివవకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు సైనికుల్లా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిన డివిజన్ ఉపాధ్యక్షులు బిక్షపతిగౌడ్, సహాయ కార్యదర్శి విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపిరెడ్డి, సీనియర్ నాయకులు పరమేశ్వర్‌గౌడ్, రమేశ్, సత్యరామ్, రామాంజనేయులు, నరేంద్రమోహన్, శ్రీధర్, కరుణాకర్‌రెడ్డి, సోమయ్య, శివకుమార్, సాయి, వసంత్, ధనుష్ రెడ్డి, శిరీష్, శైలజతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద్‌కు మద్దతుగా ఆర్యవైశ్యుల ఏకగ్రీవ తీర్మానం

జీడిమెట్ల, ఆక్టోబర్ 19 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గెలుపు కోరుతూ సుభాష్‌నగర్ డివిజన్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం సుభాష్‌నగర్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు దుర్గారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి రానున్న అసెంబ్లి ఎన్నికల్లో తమకే మద్దతు అని ఎమ్మెల్యేకు ఏకగ్రీవం చేసి తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముచ్చటగా మూడవ సారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మేజార్టీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నెరాజు, బొబ్బ రంగారావు, కర్ధాస్ రాజశేఖర్, అడపా శేషు, పద్మజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రకాశ్ గుప్త, అశోక్ గుప్త, బీమేష్ గుప్త, కిరణ్ గుప్త, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.


కె.పి.వివేకానంద్ గెలుపు కోరుతూ ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు**

జీడిమెట్ల, ఆక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్, టీడీపీ ల నుంచి 100 మందికి పైగా కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం సుభాష్‌నగర్ చివరి బస్టాప్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం రెడ్డి, సతీష్ గౌడ్, టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి దుర్గారావుల ఆధ్వర్యంలో సుమారు 100 మంది అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలను కప్పి ఎమ్మెల్యే సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు మన్నెరాజు, బొబ్బ రంగారావు, టీ.లక్ష్మారెడ్డి, అడపా శేషు, పద్మజా, మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సత్యమూర్తి, లాల్ రాజు, బాల కుమార్, అమర్‌నాథ్ రెడ్డి, నాగ ప్రసాద్, నారాయణ, మురళీ రాజు, నాగేశ్వర్ రావు, కృష్ణ , శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా..

దుండిగల్,అక్టోబర్19: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు గురువారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కృష్ణ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకువెళుతున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ వార్డులకు చెందిన ప్రజలు,సంక్షేమసంఘాల నేతలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనితీరు, ఆదాయంలో పోటీతత్వం పెరగాలి


ప్రగతి చక్ర అవార్డులు అందుకున్న ఉద్యోగులతో డిపో మేనేజర్ కవిత

**బోడుప్పల్,అక్టోబర్19:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ, సంస్థకు అధిక ఆదాయం తీసుకురావడంలో ఆర్టీసీ ఉద్యోగులు పోటీపడాలని చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత సూచించారు. గురువారం విధి నిర్వహణలో సంస్థకు భారీ ఆదాయాన్ని సమకూర్చిన ఉద్యోగులకు చెంగిచర్ల డిపోలో ప్రగతిచక్ర అవార్డులను ఆమె ప్రదానం చేశారు. ఆర్టీసీ సంస్థకు టార్గెట్ మించి ఆదాయం తీసుకురావడంతో పాటు, ప్రయాణికులతో సఖ్యతగా మెలుగుతూ సంస్థకు పేరు, ఆదరణ తీసుకొచ్చిన 30మంది ఉద్యోగులను సన్మానించి, నగదు బహుమతితో పాటు ప్రగతిచక్ర అవార్డులను అందజేశారు.కార్యక్రమంలో ఆనందరావు, సాయి సుబ్రహ్మణ్యం, అశోక్‌కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**హెచ్చరిక ప్రకటన**

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దామం మల్లికార్జునరావు మరియు శ్రీమతి దామం ఉమ దావా దాఖలు చేశారు మరియు గౌరవ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎట్ మేడ్చల్ కోర్టు దావా ఆస్తి అనగా మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, రావల్‌కోల్ గ్రామం వద్దగల సర్వే నం. 744, 745, 755, 756లోని హరిత రెసిడెన్సీ, ప్లాట్ నం. 69 మరియు ప్లాట్ నం. 70, మొత్తం విస్తీర్ణం 400 చ.గజాలు లేదా 334.45 చ.మీటర్లను మూడవ పార్టీల పేరున అన్యాక్రాంతం చేయుట నుండి M/s హరిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ఎం.డి. శ్రీ అల్వాల శేఖర్, 2) గుర్రం సదానందరెడ్డి, 3) వరాల జంగారెడ్డి తండ్రి బి. నర్సిరెడ్డి, 4) శ్రీ SLN ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు: జలిగం రాకేష్ మరియు కిరణ్మయి తుర్కపల్లిలను నిరోధిస్తూ **O.S.No. 166/2023**లో **IA No. 406/2023**లో 26-09-2023న ఇంజంక్షన్ ఆర్డరు మంజూరు చేసింది. అందువలన పై సదరు ఆస్తిపై పై సదరు వ్యక్తులతో ఏ వ్యవహారాలు కుదుర్చుకొనరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు హెచ్చరించడమైనది. లేనిచో వాటి నుండి ఏర్పడే వ్యయాలు, పర్యవసానాలకు మీరు స్వయంగా బాధ్యులవుతారు.

**సం/–పవన్ కుమార్ పాలకుర్తి**
అడ్వకేట్
గ్రౌండ్ ఫ్లోర్, # G-2, గణేష్ నిలయం,
సివిల్ కోర్ట్ కాంప్లెక్స్ ప్రక్కన, మేడ్చల్.
సెల్: 9948291871